# 10th SOCIAL -3RD LESSON – UTPATTHI, UPADHI

# ఉత్పత్తి, ఉపాధి

## కీలక పదాలు

- స్థూల జాతీయోత్పత్తి
- వ్యవస్థీకృత రంగం
- అవ్యవస్థీకృత రంగం
- ప్రాథమిక రంగం
- ద్వితీయ రంగం
- తృతీయ రంగం
- ప్రచ్ఛన్న నిరుద్యోగం
- నిరుద్యోగం

ముఖ్యాంశాలు

- స్థూల జాతీయోత్పత్తి : ఒక ఏడాది కాలంలో ఒక ఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తి చేసే అంత్య వస్తు సేవల విలువనే స్థూల జాతీయోత్పత్తి ( GDP) అంటారు. ఇంకా వివరంగా చెప్పాలంటే దేశ ఆదాయాన్ని లెక్కగట్టడానికి దేశంలో ఉత్పత్తి అయిన మొత్తం వస్తువులు, సేవల వి[illegible]తీసుకుంటాం... ఈ విలువనే స్థూల దేశీయోత్పత్తి (Gross Domestic Product – GDP) అంటారు.
- భారత దేశ జీడీపీ అక్టోబర్ -డిసెంబర్ 2019 తో ముగిసే త్రైమాసికానికి 4.7 శాతంతో 7 యేళ్ళ కనిష్ట స్థాయికి పడిపోయింది.
- వ్యవసాయం, అటవీ సంపద, మత్స్యశాఖల్లో అభివృద్ధి రేటు గత క్వార్టర్ తో పోలిస్తే 3.1 నుంచి 3.5కి స్వల్పంగా పెరిగింది.
- ఎలక్ట్రిసిటీ, మైనింగ్, నిర్మాణ రంగాలు బాగా పడిపోయాయి.
- ప్రాథమిక రంగం : వ్యవసాయానికి అనుబంధ వృత్తులు, మత్స్య పరిశ్రమ, అటవీ, గనులకు సంబంధించిన పనులు ప్రాథమిక రంగానికి చెందినవి
- ప్రజలు తమ జీవనోపాధి కోసం రకరకాల పనులను చేపడతారు
- ఈ పనులు ప్రధానంగా మూడు రంగాలుగా విభజిస్తారు

  1. ఉత్పత్తి ప్రక్రియలో ప్రకృతి ప్రధాన పాత్ర వహించే వ్యవసాయం,మత్స్యపరిశ్రమ,అటవీ,గనులకు సంబంధించిన పనులు
  2. యంత్రాలు,పరికరాలు ఉపయోగించి వస్తువులు ఉత్పత్తి చేయడం,ఇతర పరిశ్రమలు
  3. వస్తువులను నేరుగా తయారుచేయకుండా వస్తువుల ఉత్పత్తికి,ప్రజలకు అవసరమైన సేవలు అందించేకార్యకలాపాలు

- సాధారణంగా ఈ మూడు రంగాలను ప్రాధమిక(వ్యవసాయ) రంగం,ద్వితీయ(పారిశ్రామిక) రంగం,తృతీయ (సేవా) రంగం,అని పిలుస్తారు.ఈ రంగాలలో ఆర్థిక కార్యకలాపాలు చేపట్టు ప్రజలు చాలా పెద్దమొత్తంలో వస్తువులు,సేవలను ఉత్పత్తి చేస్తారు.
- ప్రతి రంగంలోను ఎంతమంది ఉపాధి పొందుతున్నారు, ఎంత మొత్తం వస్తువులు, సేవలు ఉత్పత్తి అవుతున్నాయన్నది జిడిపిని అంచనా వేయటానికి లెక్కిస్తారు.
- వేల వస్తువులు, సేవలను అంచనా వేయటం  అసాధ్యమైన పని. ఈ సమస్యను ఎదుర్కోడానికి ఆర్థికవేత్తలు, ఉత్పత్తి అయిన వాటి సంఖ్యను కాకుండా ఆయా వస్తువులు, సేవల విలువను జోడించాలని సూచిస్తారు.
- మాధ్యమిక వస్తువులను అంతిమ వినియోగదారుడు, అంత్య వస్తువులు తయారు చేయటానికి వీటిని ఉత్పాదకాలుగా వాడతారు.
- అంతిమ వస్తువుల విలువలో దానిని తయారుచేయటానికి ఉపయోగించిన మాధ్యమిక వస్తువులన్నింటి విలువ ఉంటుంది.
- కొనుగోలు చేసిన భౌతిక ఉత్పాదకాల విలువను పరిగణనలోకి తీసుకొని, ఆ తరువాత ఉత్పత్తిదారు శ్రమ, ఇతర ఉత్పాదకాలను ఉపయోగించి తరువాత దశ వస్తువును తయారు చేశారు. ఇది ఇప్పటికీ ఉన్న విలువకు అదనంగా జోడించినట్లు ఉన్నాయి.
- ప్రతి దశలోనూ జోడించిన  అదనపు విలువను మాత్రమే తీసుకోవటం మరొక పద్ధతి.
- దీనికి వస్తువుల అమ్మకం విలువలో అంతకు ముందు వేరే వ్యక్తి ఉత్పత్తి చేసిన భౌతిక ఉత్పాదకాల విలువను తీసెయ్యాలి.
- ఒక సంవత్సరంలో ఒక రంగంలో ఉత్పత్తి చేసిన అంతిమ వస్తువుల/సేవల విలువ ఆ సంవత్సరాన్ని,ఆ రంగంలోని మొత్తం ఉత్పత్తి సూచిస్తుంది. మూడు రంగాల ఉత్పత్తిని కలిపితే దేశ స్థూల జాతీయోత్పత్తి వస్తుంది.
- ఒక దేశంలో, ఒక సంవత్సరంలో ఉత్పత్తి చేసిన అన్ని అంతిమ వస్తువుల, సేవల విలువను జిడిపి తెలియజేస్తుంది.
- 1,ఏప్రిల్ నుంచి మార్చి (31 వరకు) వరకు ఉన్న 12 నెలలను ఆర్థిక సంవత్సరం అంటారు.
- స్థూలజాతీయోత్పత్తిని గణించడంలో ద్రవ్యపరమైన లావాదేవీలు లేని వాటిని పరిగణనలోకి తీసుకోవడం లేదు. ఉదా: వంట చేయటం, పిల్లల్ని పెంచడం, గృహ సంబంధ పనులు.
- భారతదేశంలోనే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా మహిళలు చేసే ఈ పనులను ఇప్పటికీ ద్రవ్యపరమైన చెల్లింపులు చేయడం లేదు.
- ప్రస్తుతం అభివృద్ధి చెందినవిగా పరిగణించబడుతున్న దేశాల అభివృద్ధి మొదటి దశల్లో వ్యవసాయం, దాని అనుబంధ రంగాలు వాటి జిడిపి పెరుగుదలకు ఎక్కువగా ఉపయోగపడ్డాయి.
- కొత్త ఉత్పత్తి విధానాలు రావటంతో కర్మాగారాలు ఏర్పడి, విస్తరించసాగాయి. ఇంతకు ముందు వ్యవసాయ క్షేత్రంలో పనిచేసిన వాళ్ళు ఇప్పుడు పెద్ద సంఖ్యలో కర్మాగారాల్లో పనిచేస్తున్నారు.

- ఈ దేశాల్లో మొత్తం ఉత్పత్తి చేసే వస్తువులు, సేవలు దృష్ట్యా, కల్పించిన ఉపాధి దృష్ట్యా పారిశ్రామిక ఉత్పత్తి ప్రాముఖ్యతను సంతరించుకుంది.
- ఇప్పుడు పారిశ్రామిక రంగం ప్రధాన రంగం అయ్యింది. ఉత్పత్తి, ఉపాధుల దృష్ట్యా వ్యవసాయ రంగం క్షీణించింది.
- గత 50 యేళ్ళల్లో అభివృద్ధి చెందిన దేశాల్లో పారిశ్రామిక రంగం నుంచి సేవల రంగానికి ప్రాధాన్యత మారుతోంది. మొత్తం ఉత్పత్తిలో సేవారంగం ప్రముఖ స్థానంలో ఉంటోంది.
- వ్యవసాయం, పరిశ్రమలు, సేవలు అనే మూడు రంగాల ఉత్పత్తి కలిపితే స్థూల జాతీయోత్పత్తి వస్తుంది.

సేవలలో కూడా తిరిగి మూడు రకాలు ఉన్నాయి.

1. .ప్రజా, సామాజిక, వ్యక్తిగత సేవలు: ప్రభుత్వ పాలన, దేశ రక్షణ, విద్య, వైద్యం, ప్రసార మాధ్యమాలు.
2. ఆర్థిక, భీమా, స్థిరాస్థి సేవలు: బ్యాంకులు, జీవిత బీమా, భవనాల విక్రయ కంపెనీలు (అంటే రియల్ ఎస్టేట్ సంస్థలు, పోస్టాఫీస్ పొదుపు ఖాతాలు లాంటివి.
3. వ్యాపారం, హోటళ్లు, రవాణా, ప్రసారాలు-దూరదర్శిని,టెలిఫోన్, రైల్వేలు, తంతి తపాలా మొదలైనవి.

- ఒక దేశంలో పనిచేస్తున్న వాళ్ల మొత్తం సంఖ్యకు,ఆ దేశ స్థూల జాతీయోత్పత్తికి మధ్య దగ్గర సంబంధం ఉంది.
- 2011 జనాభా లెక్కల ప్రకారం 120 కోట్ల జనాభాలో 46 కోట్లమంది పనిచేస్తున్నారు. అంటే వీళ్ళంతా ఉత్పాదక కార్యకలాపాలలో  భాగస్వాములైనటువంటి ప్రజలుగా చెప్పుకోవచ్చు.
- స్థూల జాతీయోత్పత్తిలోని వివిధ రంగాల వాటాలో మార్పు వచ్చినంతగా ఉపాధిలో మార్పు రాలేదు. మన దేశంలో ఇప్పటికీ వ్యవసాయమే ప్రధాన ఉపాధి రంగా ఉంది.
- సేవారంగంలో ఉత్పత్తి 14 రెట్లు పెరిగింది..  కానీ ఉపాధి మాత్రం 5 రెట్లే పెరిగింది.
- దేశంలోని కార్మికుల్లో సగం కంటే ఎక్కువమంది వ్యవసాయరంగంలో ఉండి ఆరింట ఒక వంతు (1/6 వంతు) ఉత్పత్తికి మాత్రమే దోహదం చేస్తున్నారు.
- దీనికి విరుద్ధంగా జిడిపిలో 75 శాతం వాటా ఉన్న పారిశ్రామిక, సేవా రంగాలు… మొత్తం కార్మికుల్లో దాదాపు సగానికి మాత్రమే ఉపాధి కల్పిస్తున్నాయి.
- అందరూ ఏదో ఒక పని చేస్తున్నారు… కానీ ఎవరికీ పూర్తి పని లేదు, అల్ప ఉపాధి అంటే ఇదే.
- అంటే అందరూ పనిచేస్తున్నట్లే ఉంటుంది….  కానీ ఎవ్వరికి తమ పూర్తి, సామర్థ్యానికి తగినట్లుగా పని ఉండడం లేదు. పని లేక నిరుద్యోగిగా ఉంటే అది కనబడుతుంది. కానీ ఈ రకమైన అల్ప ఉపాధి ఎవరికీ కనబడదు. అందుకే దీనిని ప్రచ్ఛన్న నిరుద్యోగం అని కూడా అంటారు.
- వ్యవసాయ ఉత్పత్తి తగ్గకుండా రైతు కుటుంబం అదనపు ఆదాయం పొందవచ్చు. అంటే వ్యవసాయ రంగం నుంచి చాలామంది వెళ్లిపోయి వేరే రంగాల్లో పనిచేసినా కూడా వ్యవసాయ ఉత్పత్తి అనేది ఏ మాత్రం తగ్గదు.
- ఈ రకమైన అల్ప ఉపాధి అనేది ఇతర రంగాల్లో కూడా ఉండవచ్చు. ఉదా: దినసరి కూలీలు.
- సేవారంగం అభివృద్ధి చెందినా కూడా ఆ రంగంలో అన్ని కార్యకలాపాలు సమానంగా పెరగటం లేదు.
- ఉపాధి తీరుల్లో చోటు చేసుకుంటున్న  మార్పులు పరిశీలించటానికి… ఉపాధికి సంబంధించి మరొక వర్గీకరణ- వ్యవస్థీకృత, అవ్యవస్థీకృత రంగాలు.

- 92% కార్మికులు అవ్యవస్థీకృత రంగంలో పనిచేస్తుండగా కేవలం 8% మంది మాత్రమే వ్యవస్థీకృత రంగంలో పనిచేస్తున్నారు.
- ఉపాధి షరతులు ఉండి నమ్మకంగా పని ఉండే ప్రదేశాలు లేదా వ్యాపారాలను వ్యవస్థీకృత రంగంగా వ్యవహరిస్తారు,ఇవి ప్రభుత్వ దగ్గర నమోదు చేసుకొని ఉంటాయి. ఇక్కడ కార్మికులకు ఉద్యోగ భద్రత అనేది ఉంటుంది.
- అవ్యవస్థీకృత రంగంలో చిన్న చిన్న సంస్థలు అక్కడక్కడా ఉంటాయి. ఇవి సాధారణంగా ప్రభుత్వ నియంత్రణలో ఉండవు.  ఇక్కడ పనిచేసే వారికి భద్రత ఉండదు. ఉద్యోగులకు జీతం తక్కువ. ఒక్కోచోట బాండెడ్ లేబర్స్ కూడా ఉంటారు.
- భారతదేశంలోని గ్రామీణ ప్రాంతంలోని 80% కుటుంబాలు సన్న, చిన్నకారు రైతుల కిందకు వస్తాయి.
- షెడ్యూల్డ్ కులాలు,తెగలు,వెనుకబడిన తరగతులకు చెందిన అధిక శాతం కార్మికులు అవ్యవస్థీకృత రంగంలో ఉన్నారు.
- కేవలం 8% కార్మికులు భద్రతతో కూడిన మంచి ఉద్యోగం ఉండి మొత్తం వస్తువులు,సేవలు (50%) లోనికి దోహదం చేశారు.
- పరిశ్రమలు, సేవల్లో ఉత్పత్తి పెరిగింది కాని దానికి తగ్గట్టుగా ఉపాధి పెరగలేదు.
- ఉత్పత్తిలో పెరుగుదల వల్ల కార్మికులలో 8% మంది మాత్రమే ప్రయోజనం పొందుతున్నారు.
- ప్రస్తుతం కొత్త ఉపాధి అవకాశాలను కల్పించుటయే కాదు, యంత్రాలతో,సమర్ధంగా పనిచేయటంలో ప్రజలకు శిక్షణ కూడా ఇవ్వాలి.

ఈ లెసన్ లో ముఖ్యాంశాలను చూద్దాం

1) స్థూల జాతీయోత్పత్తి
2) ప్రాథమిక, ద్వితీయ, తృతీయ రంగం
3) ఏయే రంగాల్లో ఏ ఉత్పత్తులు ఉన్నాయి
4) పారిశ్రామిక రంగ అభివృద్ధి
5) సేవా రంగం అభివృద్ధి
6) ప్రచ్ఛన్న నిరుద్యోగం
7) వ్యవస్థీకృతం రంగం, అవ్యవస్థీకృత రంగం

ఈ లెసన్ లో ముఖ్యమైన ప్రశ్నలు చూద్దాం

1) అందరికీ వ్యవస్థీకృత రంగంలో పని దొరకకపోవడానికి కారణం ఏంటి

   ఎ) పోటీ తీవ్రంగా ఉండటం

   బి) అవ్యవస్థీకృత రంగంలో అవకాశాలు ఎక్కువగా ఉండటం

   సి) వ్యవస్థీకృత రంగంలో వేతనాలు రేటు ఎక్కువగా ఉండటం

   డి) ఇవేవీ కాదు

   జ: ఎ సరైనది

2) ఉత్పత్తి అయిన అంత్య వస్తువుల సేవల మార్కెట్ విలువను ఇది నమోదు చేస్తుంది

ఎ) స్థూల జాతీయోత్పత్తి (GDP)

బి) జాతీయ సర్వే సంస్థ ( NSI)

సి) భారత ఆహార సంస్థ ( FCI )

డి) నికర జాతీయోత్పత్తి (NNP)

జ: ఎ సరైనది

3) గత 50యేళ్ళల్లో అభివృద్ధి చెందిన దేశాల్లో ఈ రంగం నుంచి ఈరంగానికి ప్రాధాన్యత మారుతుంది

ఎ) పారిశ్రామిక రంగం నుంచి సేవల రంగానికి

బి) వ్యవసాయం నుంచి పారిశ్రామిక రంగానికి

సి) సేవల రంగం నుంచి పారిశ్రామిక రంగానికి

డి) వ్యవసాయ రంగం నుంచి సేవల రంగానికి

జ: బి సరైనది

4) స్థూల దేశీయ ఉత్పత్తి అనేది ఒక సంవత్సరంలో ఉత్పత్తి చేసిన ఈ వస్తువుల మొత్తం విలువ

ఎ) అన్ని అంతిమ వస్తువులు, సేవలు

బి) అన్ని వస్తువులు, సేవలు

సి) అన్ని మాధ్యమిక వస్తువుల, సేవలు

డి) అన్ని అంతిమ, మాధ్యమిక వస్తువులు, సేవలు

జ: ఎ సరైనది

5) ప్రస్తుతం ఈ రంగంలో ఎక్కువ మంది ఉపాధి పొందుతున్న వారు ఉన్నారు

ఎ) ప్రాథమిక రంగం

బి) ద్వితీయ రంగం

సి) సేవా రంగం

డి) ఏదీ కాదు

జ: సి సరైనది

**వ్యవస్థీకృత – అవ్యవస్థీకృత రంగం తేడాలు**

| వ్యవస్థీకృతం రంగం | అవ్యవస్థీకృత రంగం |
|---|---|
| ప్రభుత్వ నియమ నిబంధనలు ఈ రంగంలోని సంస్థలు పాటిస్తాయి | ఈ రంగంలోని సంస్థలు ప్రభుత్వ నియంత్రణలో పనిచేయవు |
| ఈ రంగంలో కార్మికులకు ఉద్యోగ భద్రత ఉంటుంది | ఉద్యోగ భద్రత అనేది ఇక్కడ ఉండదు |
| ఆర్జిత సెలవులు, అనారోగ్య సెలవులు ఉంటాయి | అలాంటి సెలవులు ఏవీ ఉండవు. పనిచేయని రోజున వేతనం కట్ చేస్తారు |

| | |
|---|---|
| భవిష్యనిధి (EPF) , ఆరోగ్య బీమా ( ESI) లాంటి సౌకర్యాలు ఉంటాయి. | ఇక్కడ భవిష్యనిధి, ఆరోగ్య బీమా ఉండదు |
| ప్రభుత్వ సంస్థలు, భారీ తరహా పరిశ్రమలు మొదలగు వాటిల్లోని ఉద్యోగులు వ్యవస్థీకృత రంగానికి చెందిన వారు | చిన్న చిన్న సంస్థలు, స్వయం ఉపాధి సంస్థలు వాటిల్లోని ఉద్యోగులు అవ్యవస్థీకృత రంగానికి చెందిన వారు |
| వ్యవస్థీకృత రంగంలో ఉద్యోగాలనే అందరూ కోరుకుంటారు. | ఈ రంగంలో తప్పనిసరి పరిస్థితుల్లో ఉద్యోగాలు చేస్తుంటారు |
| | |